సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 28 | మే | 2024 | పేజీలు : 10




## ఘనంగా లక్ష్మీ నృసింహ స్వామి నాగవెల్లి



8 లో

- వరంగల్ జిల్లాలో 70.83, జనగామ జిల్లాలో 76.38,
- మహబూబాబాద్ జిల్లాలో 72.15 శాతం పోలింగ్ నమోదు
- భూపాల్ పల్లి జిల్లాలో 69 ,
- హనుమకొండ జిల్లాలో 72.16,
- ములుగు జిల్లాలో 74.54 శాతం పోలింగ్ నమోదు
- మధ్యాహ్నం తరువాత పోటెత్తిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్లు పోలీస్ అధికారులు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే....






# పోలింగ్ ప్రశాంతం





హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 27 , మేజర్ న్యూస్: వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో పోలింగ్ శాతం పెరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ , సీసీ కెమెరాల ద్వారా ఓటింగ్ ప్రక్రియను మిగతా 2లో..





## గోల్డ్ లోన్ తీసుకున్నవారు ఆందోళన చెందవద్దు

-గోల్డ్ కావాలంటే గోల్డ్, డబ్బులు కావాలంటే డబ్బులు ఇస్తాం

-కెనరా బ్యాంకు రీజనల్ డీజియం శ్రీనివాసరావు



2 లో



## ప్రశాంతంగా ఉప ఎన్నికల పోలింగ్

69 శాతం పోలింగ్ నమోదు

జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

8 లో

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



2 లో







# పోలింగ్ ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి..

అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలను ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సందర్శించి ఓటర్ల సరళిని పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు క్యూ లైన్ లో వేచి ఉండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేం దుకు పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి అధికారులు పోలింగ్ శాతాన్ని ప్రకటించారు.

### ఓటు వేసిన ప్రముఖులు...

ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో పాటు కలెక్టర్లు , ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి దంపతులు హను మకొండలోని పింగిలి కాలేజీలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని 63వ పోలింగ్ బూతులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అయినవోలు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే లు , మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , మాజీ ఎమ్మెల్సీలు, ప్రముఖులు తమ



ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ముంద కొడిగా ప్రారంభమై..

ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా 11 గంటల వరకు మంద కొడిగా సాగింది . ఆ తరువాత కొంత ఊపందుకుంది. మధ్యాహ్నం 1 గంటల తరువాత పోలింగ్ కేంద్రాలకు పట్టభద్రులు భారీగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పోలింగ్ శాతం పెరిగింది. జనగామ జిల్లాలో 76.28, వరంగల్ జిల్లాలో 70.83, మహబూబాబాద్ జిల్లాలో 69.52, హన్మకొండ జిల్లాలో 72.16, ములుగు జిల్లాలో 74.54, భూపాలపల్లి జిల్లాలో 69 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

## వర్ధన్నపేట మండలంలో

## 77.22%పోలింగ్ నమోదు

వర్ధన్నపేట.మే27(మేజర్ న్యూస్ సూర్య) ; ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేటలోని జెడ్పీహైస్కూలో మొత్తం పొలైన ఓట్లు 142 బూత్ లో 952 ఓట్లకు గాను 738 (77.52%) , 143బూత్ లో 826 ఓట్లకు గాను 635 (76.87% ) పోలింగ్ నమోదు కావడం జరిగింది.రెండు బూత్ లో కలిపి మొత్తం ఓట్లు 1373,ఓటింగ్ శాతం 77.22%పోలింగ్ బూత్ నెంబర్:142 లో పురుషులు - 497 , మహిళ ఓటర్లు - 241 మొత్తం =738 పోలింగ్ బూత్: 143లో పురుషులు - 419 ,మహిళా ఓటర్లు- 216 మొత్తం =635 ఓట్లు పోలింగ్ నమోదు కావడం జరిగింది అని ఎన్నికల అధికారులు తెలియజేశారు

## గోల్డ్ లోన్ తీసుకున్నవారు ఆందోళన చెందవద్దు

మంగపేట, మే 27, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట కెనరా బ్యాంకులో గోల్ లోన్ తీసున్నవారు ఆందోళన చెందవద్దని కెనరా బ్యాంకు రీజనల్ డీజియం శ్రీనివాసరావు, ఏజీయం మాధవిలు అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట కెనరా బ్యాంక్ లో రూ,1.44 కోట్ల విలువైన రెండు కిలోల తాకట్టు బంగారంని ఆ బ్యాంకులో విధులు నిర్వహించే గోల్ అప్రైజర్ కాజేసి పరారు కావడంతో గోల్ లోన్ తీసుకున్న ఖాతాదారులు సోమవారం పెద్ద ఎత్తున రాజుపేటలోని కెనరా బ్యాంకు వద్దకు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కెనరా బ్యాంకు రీజనల్ డీజీయం శ్రీనివాసరావు, ఏజీయం మాధవిలు రాజుపేట కెనరా బ్యాంకుకుకి వచ్చి గోల్ లోన్ తీసుకున్న ఖాతాదారులతో మాట్లాడుతూ రాజుపేట కెనరా బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్న వారు ఆందోళన చెందవద్దని, దీనిపై పూర్తి విచారణ జరుపుతామని అన్నారు., బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్న వారికి బంగారం కావాలంటే బంగారం, డబ్బులు కావాలంటే డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజుపేట కెనరా బ్యాంకు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగపేట ఎస్సై గోదరి రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని రిసెప్షన్ కేంద్రంలో పరిశీలించిన కలెక్టర్

వరంగల్ టౌన్ , మే 27, మేజర్ న్యూస్: ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ వరంగల్ జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగిందని తెలిపారు. జిల్లాలో పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. జిల్లాలో సాయంత్రం నాలుగు గంటల వరకు 70.83% పోలింగ్ నమోదయి నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. పోలింగ్ అనంతరం పోలీసు భద్రత మధ్య బ్యాలెట్ బాక్సులు, ఇతరు ఎన్నికల సామగ్రిని ఎన్నికల అధికా రులు, సిబ్బంది వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన రిసెప్షన్ కేంద్రా నికి తీసుకొస్తున్న బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని కలెక్టర్ పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అందజేయాలన్నారు. జిల్లాలోని పోలింగ్



కేంద్రాల వారిగా బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని రిసెప్షన్ కేంద్రంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎన్నికల సిబ్బంది అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు, ఎన్నికల అధికారులు సిబ్బంది సమష్టి కృషితో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 59 పోలింగ్ కేంద్రాల నుండి సేకరించిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని అధికారులు, పటిష్ట భద్రత మధ్య నల్గొండ కు తరలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# గీసుగొండలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఈస్ట్ జోన్ డీసీపీ పులిగిల్ల రవీందర్

### గతంలో కంటే తగ్గిన పట్టభద్రుల ఓటర్లు

### ఎదురెదురుగా తారసపడిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, బీజేపీ పరకాల ఇంచార్జ్ విజయచందర్ రెడ్డి

గీసుగొండ మే27 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల,జడ్పీ పాఠశాలలో నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.మండలంలో మొత్తం 2965 పట్టభద్రుల ఓట్లు ఉండగా అందులో ఒక వెయ్యి 1137 మహిళ ఓటర్లు,1828 పురుష ఓటర్లు ఉండగా131,132,133,134, బూతులు ఏర్పాటు చేశారు .గతం లో కంటే ఈ ఉపఎన్నికల్లో పట్టభద్రుల ఓటర్ల సంఖ్య తగ్గినట్లు అధికారులు చెబుతున్నారు.ప్రతి ఎన్నికకు దరఖాస్తు చేయాలనే నిబంధన ఉండటంతో పట్టభద్రులు దరఖాస్తు చేయడంలో అనాసక్తి చూపినట్లు తెలుస్తుంది.





మండలంలోని అన్ని గ్రామాల గ్రాడ్యుయేట్స్ గీసుగొండ మండల కేంద్రంలోనే ఓటు హక్కును వినియోగించుకున్నారు.గర్భిణీలు, చంటిపిల్లల తల్లులు, సీనియర్ సిటిజన్స్ ఓటు వేయడానికి మండుటల్లో సైతం ఉత్సాహం చూపారు. వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పులిగిల్ల రవీందర్ గీసుగొండ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్స్ తో డీసీపీ రవీందర్ ముచ్చటించారు. ఏం చదువుకున్నారు?ఏం చేస్తున్నారు?డిగ్రీ ఎప్పుడు పూర్తి చేశారు? గ్రాడ్యుయేట్స్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ నాయకులను కలిసి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.బిజెపి పరకాల ఇంచార్జ్ విజయచందర్ రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించే సమయంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,విజ యచందర్ రెడ్డి ఎదురేదురుగా తారసపడటంతో ముచ్చటించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గీసుగొండ సిఐ పవన్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలసి బందోబస్తు ఏర్పాటుచేశారు.





## నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్న మండల గ్రాడ్యుయేట్స్

పెద్దవంగర 27సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎన్నికల్లో అభ్యర్థుల సంఖ్య మరి ఎక్కువగా ఉంటుంది రాజకీయ పార్టీలకు చెందిన నేతలే కాకుండా స్వతంత్ర అభ్యర్థులు కనీసం విద్యార్హత డిగ్రీ కలిగి ఉండాలి చాలామంది పోటీ చేసే అవకాశం ఉంటుంది దీంతో బ్యాలెట్ పేపర్ కూడా న్యూస్ పేపర్ సైజులో ఉంటుంది మరోవైపు ఎన్నికల ఓటు కూడా అందరూ వేయలేరు కనీసం ఉన్నత విద్యార్హత డిగ్రీ కలిగి ఉండాలి సదరు నియోజకవర్గానికి చెందిన పట్టభద్రులు ముందుగానే దరఖాస్తు చేసుకుంటూనే ఓటు వేసే అవకాశం ఉంటుంది పోలింగ్ రోజున ఓటు వేయడం హోటల్లో పెద్ద టాస్క్ పోలింగ్ బూత్ లోకి వెళ్ళగానే అధికారి మన బ్యాలెట్ పేపర్ పెన్ను ఇస్తారు ఆ పెన్నుతో మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది సొంతంగా తీసుకెళ్లిన పెన్నుతోనే స్కెచ్ తోనే వేస్తానంటే కుదరదు అలా వేసిన ఆ ఓటు చెల్లకుండా పోతుంది ఇక పదుల సంఖ్యలలో ఉండే అభ్యర్థుల పేర్లతో న్యూస్ పేపర్ ను తలపించేలా బ్యాలెట్ పేపర్ ఉంటుంది అందులో కేవలం అభ్యర్థుల పేర్లు ఫోటో బాక్స్ ముద్రించి ఉంటుంది సార్వత్రిక స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరో ఒక్క అభ్యర్థికి మాత్రం ఓటు వేయాల్సి ఉంటుంది ఒకరి కంటే ఎక్కువ మందికి ఓటు వేస్తే అది కాస్త చల్లకుండా పోతుంది కానీ ఇక్కడ మాత్రం



వాటికి పూర్తి భిన్నం ఒకరు ఎంత మందికైనా ఓటు వేసుకోవచ్చు కానీ అది ప్రాధాన్యత క్రమంలోనే వేయాల్సి ఉంటుంది



## కొండగట్టుకు హనుమాన్ స్వాముల పాదయాత్ర

గీసుగొండ మే27 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన హనుమాన్ భక్తులు కొండగట్టుకు పాద యాత్రతో బయలుదేరారు. పాదయాత్రకు ముందు భక్తులు శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఇరుముడి కట్టుకొని ఎంతో భక్తి శ్రద్ధల తో, రామనామం జపిస్తూ,జై శ్రీ రాం, జై హనుమాన్ అంటూ కీర్తనలు చేస్తూ పెద్ద ఎత్తున భక్తులు బయలుదేరారు. పాదయాత్రకు వెళ్ళే భక్తులు గాదం నాగరాజు, రాజేందర్,ముఖేష్,వినయ్, వెంకటేష్,రాజబాబులతో పాటు 8 మంది వెళ్లినట్టు గురుస్వామి గట్ల బిక్షపతి తెలిపారు. కార్యక్రమంలో మండల శంకర్,చొక్కం రాజు,గుండ్ర బిక్షపతి,చొక్కం శ్రీను,వీర కుమార్, శంకర్,వేణు,సూర్యనారాయణ,గట్ల నరసింహ స్వామి,రాయపూరి అరుణ్,గాదం పవన్ లతో పాటు హనుమాన్ భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



వర్ధన్నపేట.మే27(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన వరంగల్, నల్గొండ, ఖమ్మం, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు ఓటు వేయడానికి ఆసక్తి చూపుతున్నారు.భారీగా లైన్లో నిలబడి ఓటు వేయడానికి సిద్ధపడి ఓపికతో ఓటు వేసి వెళ్తున్నారు. ఎన్నికల అధికారులు సిబ్బంది ఓటు వేయడానికి వస్తున్నవారికి వాటర్ క్యాన్లు అందుబాటులో పెట్టి దాహం తీస్తున్నారు. ఓటరు భారీగా రావడంతో ఎండ తగలకుండా టెన్ ట్లు ఏర్పాటు చేశారు. పోలీసుల బంధబస్తూ తో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్



గీసుగొండ మే27 మేజర్ న్యూస్ (సూర్య): మండలకేంద్రంలోని ఉన్నత ,జడ్పీ పాఠశాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సరళిని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నాయకులను అడిగి తెలుసుకున్నారు.పట్టభద్రుల ఉత్సాహం చూస్తుంటే తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని అన్నారు.కార్యక్రమంలో నాయకులు చాడ కొమురారెడ్డి,వీరగొని రాజ్ కుమార్,శ్రీనివాస్,గాదె దయాకర్ ,దుపాకి సంతోష్, దౌడు భారత్,గోదాసి చిన్న,వీరేశం, నరేందర్, సారయ్య పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్ మే 27 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని హై స్కూల్ లో ఏర్పాటుచేసిన వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ బూత్ లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎమ్మెల్సీ ఓటింగ్ సరళి పై పలు సూచనలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల రూరల్ మే 27 మేజర్ న్యూస్: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టబద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా నడికుడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులను కలిసి ఓటింగ్ సరళిపై పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఓటింగ్ శాతం పెంచుతూ పట్టభద్రులను ఓటు వేసేలా చొరవ తీసుకొని ఓటు వేయించాలని పట్టభద్రుల ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటు ప్రాముఖ్యత గా ఉంటుందని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్. మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి .ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి. నడికుడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు. బి ఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న పసి పిల్లల తల్లులు .. దివ్యాంగురాలు



పరకాల రూరల్ మే 27 మేజర్ న్యూస్: పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా నడి కూడ మండల కేంద్రంలో సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో పసిపిల్లల ను తీసుకొని తల్లులు మరియు దివ్యాంగురాలు పోలింగ్ కేంద్రాల వద్ద స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారతదేశ ప్రతి పౌరుడు యొక్క హక్కు ఓటు హక్కు వినియోగించుకోవడం అని పట్టబద్రులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుటెండలో చిన్న పిల్లలను తీసుకొని ఎమ్మెల్సీ ఓ ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఓటు హక్కు వినియోగించుకోవడం నా జీవిత లక్ష్యం అని వారు అన్నారు.





## చిననాటి మిత్రులకు చేదోడు వాదోడుగా

### ఆర్థిక సాయం అందించిన బాల్యమిత్రులు

ఆత్మకూర్ మే 27, (సూర్య న్యూస్): బాల్య మిత్రులు ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ ఆర్థిక సాయం అందిస్తున్న చిన్ననాటి మిత్రుల సంఘీభావం ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన నాటి విద్యార్థులు వారిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమంతా ఉన్నామంటూ ఆ కుటుంబానికి భరోసానిస్తున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో 1998-99 పదవ తరగతి చదివినపూర్వ విద్యార్థులు ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మృత్యువాత పడి న చిన్ననాటి మిత్రుల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడటానికి గమనించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు. ఆ కుటుంబాలకు అండగా మేమున్నాం అంటూ వారికి బాసటగా నిలిచారు ఆ కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వడ్డేపల్లి ప్రసాద్, రేమిడి మల్లారెడ్డి రేమిడి శ్రీధర్ ఆకుల తిరుపతి వెల్ది కపిల్ మిరియాల కుమార్ వంగరి భాస్కర్ మస్నా శంకర్ మంత్రు తి రాజు పాండవుల యుగేందర్ చుక్క కమలాకర్ పరికి రమేష్ మంద కుమారస్వామి ప్రకాష్ రఘు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంని పరిశీలించిన ములుగు డిఎస్పీ



గోవిందరావుపేట, మే 27 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను సోమవారం ములుగు డిఎస్పీ ఎన్. రవీందర్ పరిశీలించారు. పసర సీఐ వి శంకర్, ఎస్సై కమలాకర్ తో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గోవిందరావుపేట పోలింగ్ కేంద్రంను క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించడం జరిగింది. ఈ క్రమంలో పోలింగ్ సెంటర్ లో ఎన్నికల జరుగుతున్న తీరును ఎస్సైని అడిగి తెలుసుకోవటం జరిగింది. ఎన్నికలు సజావుగా జరగటానికి సీఐ, ఎస్సై లకు తగు సూచనలు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా పోలింగ్ సెంటర్ పరిసరాల్లో 144 సెక్షన్ విధించినట్లు డిఎస్పీ తెలిపారు. అంతేకాకుండా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందన్నారు.

## అక్రమ మట్టి దందా చేస్తు చెరువులను లూటీ చేస్తున్న వారిపై కేసు నమోదు.. సీఐ రవిరాజు



పరకాల రూరల్ మే 27 మేజర్ న్యూస్: నడికుడ మండలం ధర్మారం గ్రామ శివారులోని గార్ల చెరువులో అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న ఏడుగురు వ్యక్తుల లను ట్రాక్టర్లను జెసిబి ని పరకాల పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అక్రమంగా మట్టి తరలిస్తున్న పగి డోజు శ్రీను. జెసిపి డ్రైవర్ నక్క ఎర్రన్న. ట్రాక్టర్ డ్రైవర్ అండ్ ఓనర్ లు , బోయిన మల్లేష్ ,బుస బన్నీ .ఆకుల రాజ మహేందర్. పంబాల రాజు. ఆకుల రాజ మహేందర్ లపై పరకాల సిఐ రవి రాజు కేసు నమోదు చేసి ఒక జెసిపి, ట్రాక్టర్ల ను సీజ్ చేయడం జరిగింది. అని సిఐ రవిరాజు తెలియజేశారు ఈ సందర్భంగా సిఐ రవిరాజు మాట్లాడుతూ పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులలో అక్రమంగా మట్టి తీస్తే కఠిన చర్యలు తప్పవని చట్టం ఎవరికి చుట్టం కాదు అని చెరువులలో మట్టి తీయాలంటే సంబంధిత అధికారులతో అనుమతులు తీసుకున్న తర్వాత పోలీస్ స్టేషన్ లో అనుమతుల పత్రం అందజేసిన తర్వాత పనులు ప్రారంభించాలని సిఐ తెలియజేశారు.


## ప్రతి పట్ట భద్రుడు, బద్రురాలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్



తొర్రూర్ మే 27 మేజర్ న్యూస్ (సూర్య) : బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తొర్రూరు కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమ రాజేశేఖర్ అన్నారు. వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సోమ రాజశేఖర్ మాట్లాడుతూ,ఓటు.. పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు వున్నది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, సమాజం పురోగతి సాధించాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ప్రజాస్వామ్య వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగం లో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవలసి వుంటుంది. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు. మనలో నుంచే వచ్చిందని తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి మే 27 మేజర్ న్యూస్: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా పింగిలి మహిళ కళాశాలలో ఏర్పాటు చేయబడిన పోలింగ్ కేంద్రంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ అందరూ తమకు కల్పించబడిన ఓటు హక్కును వినియోగించుకోవాలని తప్పకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని కోరారు.

# ఆక్రమణకు గురవుతున్న పాపయ్యపేట ఊర చెరువు...!



### 15 గుంటల చెరువు శిఖం భూమి ఆక్రమణ

### పట్టించుకోని నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు

### అక్రమనకు గురి కాకుండా కాపాడాలని కోరుతున్న గ్రామస్తులు, ఆయకట్టు రైతులు

చెన్నారావుపేట మే 27 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులోని ఊర చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురవుతుంది. ఆక్రమణకు గురి కాకుండా అడ్డుకోవాల్సిన నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు, ఆయకట్టు





రైతులు బాహాటంగా విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... పాపయ్యపేట గ్రామ శివారులోని ఊర చెరువు శిఖం భూమిని ఎల్లాయ గూడెం గ్రామానికి వెళ్లే రహదారిలో యానాదుల గూడెం సమీపంలో గ్రామానికి చెందిన ముదిరాజ్ కులానికి చెందిన కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు తెలిపారు. ఆదివారం రాత్రి జెసిబి సహాయంతో ఉర చెరువులోని మట్టిని తవ్వి ట్రాక్టర్ల సహాయంతో 15 గుంటల వరకు అక్రమంగా ఆక్రమించుకున్న చెరువు శిఖం భూమిలో పోసుకొని చదును చేశారు. ఈ విషయాన్ని నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులకు తెలిపినా పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నీటిపారుదల, రెవెన్యూ ఉన్నత శాఖల అధికారులు స్పందించి చెరువు శిఖం భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేసి కాపాడాలని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు, పలువురు కోరుతున్నారు.

## మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.55 వేలు ఆర్థిక సహాయం

చెన్నారావుపేట మే 27 (సూర్య మేజర్ న్యూస్): మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు, గ్రామస్తులు కలిసి రూ. 55 వేలు ఆర్థిక సహాయంగా సోమవారం అందించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లెకు చెందిన దుడ్డె శోభన్ అనే ఆటో డ్రైవర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. సోమవారం బాధిత కుటుంబానికి తోటి మిత్రులు, గ్రామస్తులు కలిసి రూ.55 వేలను మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు కంది మాధవరెడ్డి, గౌడిశాల మల్లయ్య, నాంపల్లి సంపత్, మంకు కరుణాకర్ రెడ్డి, వలస శ్యామ్, చిట్టె రవి, ననుమస రమేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## అక్రమంగా రవాణా చేస్తున్న పశువుల పట్టివేత



వెంకటాపురం నూగూరు మే 27 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండలం శివాలయం సమీపంలో పోలీసు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నగా చర్ల నుంచి వెంకటా పురం వస్తున్నా వాహనాన్ని తనిఖీ చే యగా పశువులను గుర్తించారు(26) పశు వులు (ఎడ్లు), విలువ సుమారు రూ: 2,80,000/- గల పశువులను తాళ్లతో కట్టేసి నీరు, ఆహారం ఇవ్వకుండ రవాణ చేస్తున్నారు.పట్టుబడిన పశువులను గోశాలకు తరలించి కాగా పట్టుకున్న ఈ పశువులను గోశాలకు తరలించి, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మార్వో




వెంకటాపురం నూగూరు మే 27 మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సోమవారం మండల తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్ వెంకటాపురం మండలం ఆలు బాకా రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ సరిగా లేదని, ఎన్నికల సమయం కన్న ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ వీఆర్ఏ బలరాం అధికారులు పాల్గొన్నారు..

## పర్వతగిరి మండలంలో 74.28% పోలింగ్ నమోదు

పర్వతగిరి (మే 27) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎలక్షన్స్ గాను రెండు బూతులను ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగిసే సరికి 138వ బూతులో 950 ఓట్ల గాను 661 ఓట్లు పోలింగ్ కాగా 139 బూతులో 845 ఓట్లు ఉండగా 639 వరకు పోలయ్యాయి అని సెక్టోరియల్ ఆఫీసర్ శంకర్ తెలిపారు. పర్వతగిరి మండలంలోని 1750 ఓట్లకు గాను 1300 ఓట్లు పోలేనట్లు 74.28% పోలింగ్ నమోదైన అట్లు ఆఫీసర్ తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్వతగిరి సీఐ శ్రీనివాస్ ఎస్ ఐ వెంకన్న ప్రత్యేకమైన దృష్టి సారించారు. పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకొని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వసతులను కల్పించారు

# ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు

## పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల వద్ద అదనపు బలగాల మోహరింపు: జిల్లా ఎస్పీ శబరిష్

ములుగు, సూర్యప్రతినిధి మే 27 (మేజర్ న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికలకు ములుగు జిల్లా ఎస్పి డా. శబరిష్ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ములుగు జిల్లాలో గల తొమ్మిది మండలాలలో ఈ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పలు మండలాల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. జిల్లాలో మొత్తం 17 పోలింగ్ కేంద్రాలు ఉండగా 13 అతి సమస్యాత్మకమైన కేంద్రాలు ఉండగా 1 మావోయిస్టు ప్రభావిత కేంద్రంగా పోలింగ్ జరుగుతున్నవి. 300 మంది స్టాటిక్ బందోబస్తో పాటు రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ (సబ్-ఇన్స్పెక్టర్ ర్యాంక్ ఆఫీసర్ నేతృత్వంలో), స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ (ఇన్స్పెక్టర్ ర్యాంక్ ఆఫీసర్ నేతృత్వంలో) క్విక్ రెస్పాన్స్ టీమ్లు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు హాజరయ్యేందుకు మోహరించబడ్డాయి అని ఎస్పీ తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ని సమర్థవంతంగా అమలు పరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో హిస్టరీ షీటర్లు, రౌడీషీటర్లు, ఎన్నికలకు సంబంధించిన సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల సరిహద్దుల వెంబడి స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు నిర్వహిస్తున్నారని ఎన్నికలను సమర్థవంతంగా నిష్పక్షపాతంగా జరుగుతున్నవని తెలియజేశారు. ఎస్పి వెంట ములుగు సిఐ రంజిత్ కుమార్ పలువురు పోలీసు అధికారులు ఉన్నారు.





## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువకుడు



ఇనుగుర్తి, మే27, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మలిశెట్టి మహేష్ తన ఓటును తొలిసారిగా వినియోగించుకున్నాడు. తను మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును వినియోగించుకున్నందుకు చాలా గర్వపడుతున్నానని ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి త్రాగునీరుని అందిస్తున్నందుకు అదేవిధంగా ఎండ తగలకుండా టెంట్లు ఏర్పాటు చేసినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పురుషులు 360 మరియు స్త్రీలు 150 మొత్తం కలిపి 510 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 75% పోలింగ్ నమోదు అయినదని ఇనుగుర్తి మండల ఎన్నికల నిర్వాహణ అధికారి దామోదర్ తెలిపారు.

## నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



కాటారం, మే 27, మేజర్ సూర్య న్యూస్: ఎరువుల దుకాణాలలో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు, ఎస్సై అభినవ్ తో కలిసి దాడులు నిర్వహించారు. దుకాణాల్లో ఎరువులు, విత్తనాల విక్రయలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విత్తనాలు ఎరువులు విక్రయించిన సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులను ఇవ్వాలని సూచించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, నాసిరకం విత్తనాలను, గడువు తీరిన మందులను రైతులకు అమ్మితే ఉపేక్షించేది లేదని, అటువంటి వారితో కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



గీసుగొండ మే27 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ గ్రామానికి చెందిన ఇనుముల కొమురమ్మ అనే నిరుపేద మహిళ అంత్యక్రియల సహాయార్థం,అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి,రూ.5000 ఆర్థికసాయం పంపగా అట్టి నగదును మృతురాలి కుటుంబసభ్యులకు సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు కర్ణకంటి రాంమూర్తి ఆధ్వర్యంలో అందచేశారు.కార్యక్రమంలో యాదగిరి కుమారస్వామి,కోట రాంబాబు,స్థానికులు ఇనుముల ప్రభాకర్,అభిలాష్ కోటరాజు తదితరులు పాల్గొన్నారు.



## సిరి స్వచ్ఛంద సేవలు అభినందనీయం

### స్టేట్ రికార్డ్ సేవ సంస్థ కార్యదర్శి కుసుమ కవిత

హనుమకొండ టౌన్, మే 27, మేజర్ న్యూస్ : గ్రేటర్ కార్పొరేషన్ పరది లో పదవ డివిజన్లో సిద్దేశ్వర కాలనీ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో సోమవారం సిరి సేవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్ ఆధ్వర్యంలో మూడు నెలలు ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ బహుకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ రికార్డ్ సేవ సంస్థ కార్యదర్శి కోఆర్డినేటర్ కుసుమ కవిత, నిమ్మల శ్రీనివాస్, డాక్టర్ కుమారస్వామి హాజరై మాట్లాడుతూ 25 మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ అందించి సర్టిఫికెట్స్ అందిస్తున్న సిరి సత్యనారాయణ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సిరి స్వచ్ఛంద సంస్థ డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ హన్మకొండ సిద్దేశ్వర కాలనీలో పదో సెంటర్ ను కూడా పూర్తి చేసి సోమవారం సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.గతంలో కొన్ని సెంటర్లకు మహిళలకు సెంటర్ కి రెండు మిషన్లను ఉచితంగా బహూకరించామని తెలిపారు . మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరికీ ప్రశంస పత్రాలు అవార్డులు సన్మాన కార్యక్రమాలు కూడా నిర్వహించామని అన్నారు . ఈ కార్యక్రమానికి మహిళలు అనూష, దేవి, స్వప్న, యాజలక్ష్మి, జయలక్ష్మి, టీచర్ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్



భీమదేవరపల్లి మే 27 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాడుగుల గోపి తల్లి సౌందర్య సోమవారం ఉదయం 8 గంటలకు పరమపదించడం జరిగింది. హనుమ కొండ జిల్లా జెడ్పి చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.తదనంతరం గ్రామంలోని కుదురుపాక రాజ్యలక్ష్మి మరణించడంతో ఆమె కుటుంబాన్ని కూడా పరామర్శించారు ఆయన వెంట మాజీ సర్పంచ్ మాడు గుల కొమురయ్య మాడుగుల అశోక్ మాడుగుల ఈశ్వరయ్య కండే చిరంజీవి గుడికందుల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నడికుడలో పట్టభద్రుల ఎన్నికలలో 72% పోలింగ్



పరకాల రూరల్ మే 27 మేజర్ న్యూస్: నడికుడ మండలం 14 గ్రామాలలో పట్టభద్రుల ఓట్లు 1953 కలవు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాలు రెండు ఏర్పాటు చేయడం జరిగింది. 96.97 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయగా 96వ బూత్ లో 72.22% 97వ బూతులో 72.24 శాతం పోలింగ్ కావడం జరిగింది. మండలంలోని పట్టబద్రుల. మహిళా ఓటర్లు 552 మంది ఓటు హక్కు వినియోగించుకోగా పురుషుల ఓటర్లు 859 మంది ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. మొత్తం పోలైన ఓట్లు 1411 ఓట్లు పోలింగ్ కావడం జరిగింది. అని ఎన్నికల అధికారులు తెలియజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు





వెంకటాపురం నూగూరు మే 27 మేజర్ న్యూస్ సూర్య : పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాల వల్ల 144 సెక్షన్ అమలు చేశారు. మండలంలోఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు పూర్తి కావాల్సి ఉండగా మండలంలోని కేంద్రాల్లో సాయంత్రం 6, 7 గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. ప్రధానంగా అభ్యర్థుల ఫొటోలతో కూడిన బ్యాలెట్ పెద్దదిగా ఉండడంతో ఎన్నికల సిబ్బంది దానిని మడత పెట్టడం, ఓటర్లకు ఇవ్వడానికి, ఓటర్లు అభ్యర్థులను పరిశీలించి ఓటు వేయడానికి ఎక్కవ సమయం తీసుకుంది. దీంతో ఓటర్లు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్లు దాటిన తరువాత ప్రధాన పోటీలో ఉన్న కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులకు సంబంధించిన శిబిరాలు ఏర్పాటు చేశారు. వాటి వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థులకు ఓటు వేయాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తూ సందడి చేశారు.పోలింగ్ కేంద్రాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండ పోలీసు వారు కట్టు దీట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.



## నూతన సాంకేతికతతో చరవాణిల గుర్తింపు



కాటారం, మే 27, మేజర్ సూర్య న్యూస్: పోగొట్టుకున్న చరవాణి లను గుర్తించి సాంకేతికతో సాయం తో అప్పగించినట్లు ఎస్సై అభినవ్ సోమవారం తెలిపారు. నరిగే నిర్మల, పి రవీందర్ తమ చరవాణి లను పోగొట్టుకొని సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా గుర్తించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ ఎవరైనా తమ చర వాణి లను పోగొట్టుకున్నచో అట్టి చరవాణి వివరాలు సి ఈ ఐ ఆర్ పోర్ట్ ల్ లో నమోదు చేసుకుంటే తిరిగి పొందే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోలింగ్ సరళి పై సమీక్ష

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



ఆత్మకూర్, మే 27, (సూర్య న్యూస్): వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో సోమవారం జరుగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి బిఆర్ఎస్ నాయకులతో పోలింగ్ సరళి పై సమీక్ష నిర్వహించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పట్టభద్రులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సరైన సూచనలు చేయాలని బిఆర్ఎస్ నాయకులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, వైస్ ఎంపీపీ రేవూరు సుధాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్, ఆయా ఎంపీటీసీలు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులపై ఓటర్ల ఆగ్రహం

### ఆరు గంటలు క్యూ లైన్ లో నిలబడ్డ ఓటర్లు

### ఎన్నికల అధికారుల పోలింగ్ అధికారుల నిర్లక్ష్యమే


### దీనికి నిదర్శనం అంటున్నా పట్టబద్రులు

పరకాల రూరల్ మే 27 మేజర్ న్యూస్: నడికుడ మండల ప్రజా పరిషత్





కార్యాలయంలో పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాలు 96 ..97 రెండు ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని 14 గ్రామాలలో 1953 పట్టబద్రుల ఓటర్లు కలవు. ఉదయం 8 గంటలకే పట్ట బద్రులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకోగా ఓటు హక్కు వినియోగించుకోవాలంటే సుమారు 6 గంటల సమయం పడుతున్నదని ఎన్నికల అధికారులపై మరియు పోలింగ్ అధికారులపై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఎన్నికల అధికారుల మరియు పోలింగ్




అధికారుల నిర్లక్ష్యమే ఈ ఆలస్యానికి నిదర్శనమని గంటల తరబడి ఓటర్లను నిరుత్సాహపడే విధంగా క్యూలైన్ లో ఓటర్లను నిలబెడుతూ పోలింగ్ అధికారులు నిర్లక్ష్యంగా అలసత్వం చేస్తున్నారని మండిపడ్డారు. కొందరు ఓటర్లు వినతిరిగి ఈ ఓటు హక్కు వినియోగించుకోవడం వద్దురా నాయనా అంటూ ఎన్ని గంటలు క్యూ లైన్ లో నిలబడడం ఇబ్బందిగా ఉంది అంటూ మహిళా ఓటర్లు మరియు పురుషులు కొందరు వెనుతిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియా ముఖంగా ఓటర్లు మాట్లాడుతూ ఓటర్లకు నిలబడడానికి నీడ సౌకర్యం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసిన కూడా క్యూలైన్ లో గంటల తరబడి నిలబడడం చాలా ఇబ్బందిగా ఉందని సుమారు నాలుగు గంటల నుండి 6:00 ఓటు హక్కు వినియోగించుకోవడానికి సమయం పడుతున్నదని ఈ ఆలస్యం ఎన్నికల అధికారుల పోలింగ్ అధికారుల నిర్లక్ష్యమే దీనికి నిదర్శనం అని వారు అన్నారు.

# ప్రశాంతంగా ఉప ఎన్నికల పోలింగ్

## 69 శాతం పోలింగ్ నమోదు

## జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ మే 27 మేజర్ న్యూస్ సూర్య :ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణ షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ప్రజలు జిల్లా యంత్రాగపు సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా నిర్వహించుటలో సహకరించారని ఆయన పేర్కొన్నారు. నిన్న జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ లో జిల్లాలో పురుషులు, మహిళలు, మొతం కలిపి 8669 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 69.16 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ చేయడం జరిగిందని,కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కు వినియోగానికి వచ్చిన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు ,టెంట్లు, కూలర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నిక ప్రశాంతంగానిష్పక్షపాతంగా జరగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహణలో బాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.







## క్యూలైన్ లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, సూర్య ప్రతినిధి మే 27 (మేజర్ న్యూస్): వరంగల్ – ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం–195 లో సామాన్యురాలిగా క్యూ లైన్ లో నిలబడి ములుగు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతున్నదని, ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, గ్రాడ్యుయేట్ ఓటర్లు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐడి కార్డు, ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఘనంగా లక్ష్మీ నృసింహ స్వామి నాగవెల్లి

### చక్రస్నానం, పూర్ణహుతి నిర్వహించిన అర్చకులు

### నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

మంగపేట, మే 27, సూర్య(మేజర్ న్యూస్):రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమచల లక్ష్మీ నృసింహ స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భద్రాచలం సీతారామ చంద్ర స్వామి వారి ఆలయ అర్చకులు మురళీ కృష్ణమా చార్యుల బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు చివరి దశకు చేరుకున్నాయి. సోమవారం ఉత్సవాలలో భాగంగా ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన, అభిషేకం నిర్వహించి, 10 గంటలకు చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం 5.గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మహా పూర్ణాహుతి, నాగవెల్లి, ద్వాదశ ఆరాధన,





పుష్పయాగం, ప్రసాద వినియోగం నవకళష అభిషేకంని కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి మహేష్ గమరియు సిఎఫ్ ఓ దేవదాయ ధర్మాదాయ శాఖ మహుబుబాద్ డివిజన్ పరిశీలకులు కవిత మరియు తదితరులు పాల్గొన్నారు.

### నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

ఈ నెల 19 నుంచి ప్రారంభం అయిన జాతర ఉత్సవాలు నేటి తో ముగియనున్నాయి. ఇంచార్జ్ ఈఓ మహేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గత ఏడాది కంటే ఈ సారి ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రల నుంచి భక్తులు పోటెత్తారు.

# ఎమ్మార్పీ రేటు దాటి అమ్మితే కఠిన చర్యలు : అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత

### మండల కేంద్రంలోని అన్ని షాపుల్లో ఎమ్మార్పీ రేట్లకే అమ్మకాలు

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య మే (27 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని అన్ని షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేయగా అందరూ డీలర్లు ఎమ్మార్పీ రేట్లకే పత్తి విత్తనాలు అమ్ముతున్నారని అయినవోలు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత అన్నారు రైతులు తొందరపడి అధిక రేట్లు పెట్టి పత్తి విత్తనాలు కొనవద్దని ఎవరైనా అధిక రేట్లు అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియపరచాలని అయినవోలు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది రైతు సోదరులు గవర్నమెంట్ నిర్ణయించిన ధర ఎనిమిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే అంతకంటే ఎక్కువ పెట్టి కొనుగోలు చేయకూడదని సూచించడం జరిగింది, మండల కేంద్రంలోని లైసెన్సు పొందిన షాపుల నందు బిజీ టు విత్తనాలు ఉన్నాయని లైసెన్సు పొందిన షాపుల్లోనే కొనుగోలు చేయాలని గ్రామాలకు నకిలీ విత్తనాలు వచ్చి ఎక్కువ రేట్లు పెట్టి నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోకూడదని అలా అమ్మినట్లు మాకు సమాచారం ఇవ్వాలని పత్రికాముఖంగా అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత అన్నారు ఈ తనిఖీలో భాగంగా లక్ష్మి ఫర్టిలైజర్, కీర్తి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్, ఓం శ్రీ ఫర్టిలైజర్, అన్నపూర్ణ అగ్రి మాల్, మమత ఆగ్రో ఏజెన్సీస్, తదితరుల షాపుల్లో తోపాటు మండలంలోని అన్ని లైసెన్సు పొందిన షాపులను తనిఖీలు చేయగా ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మడం లేదని తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో అయినవోలు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.









### బిఆర్ఎస్ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ మే27 మేజర్ న్యూస్ (సూర్య ): వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేసిన పరకాల నియోజక వర్గ అన్ని మండలాల మండలపార్టీ అధ్యక్ష కార్యదర్శులకుగ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులకు మరియు కమిటీ సభ్యులకు ,సమన్వయ కమిటీ సభ్యులకు, ఎంపిపి,జెడ్పిటిసి, ఎంపీటీసీలకు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలకు, సొసైటీ,మార్కెట్ చైర్మన్లకు కమిటీ సభ్యులకు,సీనియర్ నాయకు లకు ,క్లస్టర్ ఇంచార్జులకు,గ్రామ ఇంఛార్జులకు ,యువతకు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అభినందనలు తెలిపారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలను పర్యవేక్షించిన ఎస్పీ సుధీర్ రామ్ నాద్ కెనన్



నెల్లికుదురు మే27 మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎటువంటి ఇబ్బందులుచోటు చేసుకోకుండాభద్రత ఏర్పాట్లుకట్టుదిట్టంగా చేపట్టాలనిమహబూబాబాద్ జిల్లా ఎస్పీసుధీర్ రామ్ నాద్ కెనన్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోవరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికలపోలింగ్ ను ఎస్పి తొర్రూరు సిఐ స్థానిక ఎస్సైకనుకుల క్రాంతి కిరణ్ తో కలిసి పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

---

# ప్రజలల్లో ఉనికిని కాపాడుకోవడం కోసం మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు


### కాటారం కాంగ్రెస్ నాయకులు



కాటారం, మే 27, మేజర్ సూర్య న్యూస్: బిజెపి నేతలు గోమాస శ్రీనివాస్, చల్ల నారాయణరెడ్డి ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాటారం కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చల్ల నారాయణ రెడ్డి రాజకీయ ప్రస్థానం దివంగత నేత శ్రీపాద రావు తో మొదలుకొని శ్రీధర్ బాబుతో రాజకీయ ప్రయాణం కొనసాగిందని గుర్తు చేశారు. శ్రీపాద రావు, శ్రీధర్ బాబు లు నీకు రాజకీయంగా పలు మార్లు సర్పంచ్, ఎంపీటీసీ, సహకార సంఘం అధ్యక్షుడుగా, జడ్పిటిసిగా అవకాశం కల్పిస్తే పదువులను అడ్డం పెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. రాజకీయ స్వలాభం కోసం పూటకో పార్టీ మారుతూ ప్రజల్లో ఉనికి కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడడం సరైనది కాదని తెలిపారు. మంథని నియోజకవర్గంలో మండలానికి కో జూనియర్ కాలేజ్, మహాదేవపూర్ లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, అలాగే సెంటినరీ కాలనీలో ఇంజనీరింగ్ కాలేజ్ కాటారంలో ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటుచేసి ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ఇదే నారాయణ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గా ఉన్న సమయం లో రైతులకు అనేక ఇబ్బందులకు గురి చేసి నేడు నితి వాక్యాలు మాట్లాడుతున్నాడని, సరైన సమయం లో ధాన్యం కొనుగోలు చేయకుండా తరుగు పేరుతో కట్టింగ్ చేసి రైతులను దోచుకొని నేడు రైతుల మీద కపట ప్రేమను చూపిస్తూ కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన నెలల తరబడి డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం 3-5 రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతా లో డబ్బులకి జమ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల తరపున నిలబడి అకాల వర్షాలతో తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, ఓ బి సి మండల అధ్యక్షులు కొట్టె ప్రభాకర్ , కుంభం రమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అంగోతు సుగుణ, మాజీ సర్పంచులు తెప్పల దేవేందర్ రెడ్డి, దెబ్బెట రాజేష్, అజ్మీర రఘురాం నాయక్, అంగజాల అశోక్, మొగిలి రాజకుమార్, మజీద్,, పసుల మొగిలి, జాగిరి రాజబాబు గౌడ్, సుజాత, శ్రీకాంత్, కిరణ్,, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్





స్టేషన్ ఘనపూర్, మే 27,మేజర్ న్యూస్(సూర్య): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 4 గంటలవరకు జరిగాయి.ఉదయం నుంచి మండలంలోని వివిధ గ్రామాలలోని మండల కేంద్రంలోని ఓటర్లు పోలింగు కేంద్రాల వద్ద బారులు తీరారు.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్ట భద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధిక మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు.స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి హన్మకొండలోతన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదేవిధంగా బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ తాటికొండ రాజయ్య పోలింగ్ సరళిని పరిశీలించి కార్యకర్తలతో మాట్లాడారు. ఆర్డీవో డి ఎస్ వెంకన్న ఓటింగ్ సరళిని పరిశీలించారు.మండల పరిధిలో మొత్తం 2036 ఓట్లు ఉండగా అందులో 1597 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పురుషులు 1008 మంది,స్త్రీలు 589 మంది ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తం 78 శాతం ఓటింగ్ జరిగిందని ఆర్డీవో డీ ఎస్ వెంకన్న,తహసిల్దార్ బి. వెంకటేశ్వర్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ భీమ్ శర్మ,సీఐ ముస్కు రాజు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.





## పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



గీసుగొండమే27 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ మండలకేంద్రంలో 1992-93 సంవత్సరంలో ఎస్ఎస్సి చదువుకున్న విద్యార్థులు ఆదివారం రాత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఉపాధ్యాయులను సన్మానించారు.కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నర్సింహుల పేట మే 27 సూర్య మేజర్ న్యూస్ కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కౌసల్యదేవుపల్లి శివారు రూప్లతండకు చెందిన బానోతు సురేష్ సన్నాఫ్ బద్రు( 27) సంవత్సరాలు లంబాడా, వ్యవసాయం. మృతునికి నెల్లికుదురు మండలం బంజర తండ గ్రామ పంచాయతీకి చెందిన విజయతో వివాహమై మూడు సంవత్సరాల వుతుంది వారికి ఒక పాప. అప్పటి నుండి వారి మధ్య మనస్పర్ధలు వచ్చి ఇద్దరూ వేరువేరుగా ఉంటున్నారు అదే విషయం లో పెద్దమనుషుల సమక్షంలో కూర్చొని మాట్లాడుకోగా ఇద్దరి మధ్య సయోధ్య కుదరలేదు. నా భార్య మరియు నా పాప నా దగ్గరికి రాలేదని బెంగతో తీవ్ర మనస్థాపానికి గురై క్షణికావేశంలో ఇంట్లో ఉన్న ఇనుప బొంగుకు తాడుతో ఊరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ సతీష్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక

**- ఉత్సాహంగా పాల్గొన్న పట్టభద్రులు**

**- మరిపెడ పోలిగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



మరిపెడ,మే 27,మేజర్ న్యూస్(సూర్య):వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలు సోమవారంతో ముగిశాయి.మరిపెడ మండలానికి చెందిన గ్రాడ్యుయేట్స్ తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి మొదలుకొని సాయంత్రం నాలుగు గంటల వరకు పట్టభద్రులు వారి ఓటు హక్కును ఉపయోగించారు. మరిపెడ 161 పోలింగ్ బూత్ లో ఒక 1063, 162 పోలింగ్ బూత్ లో 13 0 7, 163 పోలింగ్ బూత్ లో 851, 164 పోలింగ్ బూత్ లో 797 ఓట్లు ఉండగా మొత్తం మండలంలో 4.018ఓట్లు ఉన్నాయి. పట్టభద్రులు పోలింగ్ కేంద్రాలకు హాజరై బ్యాలెట్ పేపర్ ను ఉపయోగించి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలువురు వికలాంగులు వృద్ధులు వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీల్ చైర్ సహాయంతో వెళ్లి ఓటు వేశారు.ఎన్నిక సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ మరిపెడ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. మరిపెడ ఎస్సై తహర్ బాబా చిన్నగూడూరు ఎస్సై ఝూన్సీ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.పలువురు పోలీసులు పెట్రోలింగ్ చేస్తూమండల కేంద్రాల్లో కలియతిరిగారు.సాయంత్రం నాలుగు గంటలు పోలింగ్ ముగిసే సమయానికి ఆయా కేంద్రాల్లో 69శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం



భీమదేవరపల్లి మే 27 మేజర్ న్యూస్ : సోమవారం రోజన భీమదేవరపల్లి మండలంలోని , ముత్తారం, విశ్వనాథ కాలనీ, మాణిక్యాపూర్, వంగర, గట్లనార్సిం గపూర్, బోల్లోనిపల్లి, మల్లారం, రసూల్పల్లి, వీర్లగడ్డతండ గ్రామాలలో విత్తనాల కొనుగోళ్ల లో రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించి విత్తనాల కొనుగోలు సమయంలో రైతులు తెలుసుకోవాల్సిన విషయాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకి తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో కె దామోదర్ రెడ్డి. సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ ) హన్మకొండ ,ఏ ఈ ఓ ప్రశాంత్, నాగరాజు, క్రిసోలైట్, అషాదీప్, కమల్ హాసన్, బిందు ఏటీఎం , పంచాయతీ కార్యదర్శులు , సంపత్, వినయ్, వెంకటేష్, శ్రీనాథ్, రాజ్ కుమార్ ,శ్రీనివాస్, సదానందం మరియు అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.